APTEL/26A5612

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

అనంతపురం | గురువారం 24 సెప్టెంబర్ 2026 | సంపుటి : 1 | సంచిక : 86 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | పేజీలు : 8 | వెల : 2/-

## కూటమి ప్రభుత్వంపై గవర్నర్‌కు ఫిర్యాదు



- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్
- శాప్ కార్యాలయం వద్ద దాడి చేసి, బాధితులపైనే కేసులు పెట్టారని ఆరోపణ
- నకిలీ సర్టిఫికెట్లు, జీవోలతో నియామకాలు జరిపి తర్వాత రద్దు చేశారని వెల్లడి
- న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేసిన జగన్

## ఎన్నికలు జరిగే రాష్ట్రాలపై బీజేపీ

- తెలంగాణకు సునీల్ భన్సల్
- ఏపీకి అరవింద్ భదౌరియా
- రాష్ట్రాలకు కొత్త ఇన్‌ఛార్జ్‌లను ప్రకటించిన బీజేపీ
- హరియాణా, ఛత్తీస్‌గఢ్‌లకు ఇన్‌ఛార్జిగా స్మృతి ఇరానీ
- 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు కొత్తగా ఇన్‌ఛార్జిలను, కో-ఇన్‌ఛార్జిలను నియమిస్తూ ఆదేశాలు





## సీఈసీకి తెలిసే రిగ్గింగ్ జరిగితే!

- ఎన్నికల కమిషన్‌పై ప్రియాంక గాంధీ తీవ్ర వ్యాఖ్యలు
- ఎన్నికల రిగ్గింగ్ గురించి తెలిసి సీఈసీ అనుమతిస్తే దేశద్రోహమని వ్యాఖ్య
- ఈసీలో అవకతవకలపై వస్తున్న కథనాలు అత్యంత తీవ్రమైనవని వ్యాఖ్య
- ఈ ఘటనపై సరైన దర్యాప్తు జరిపి బాధ్యులను శిక్షించాలని డిమాండ్

## రాష్ట్రంలో నాలుగు కొత్త పోలీస్ కమిషనరేట్లు



- రాష్ట్రంలో పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేలా 4 కొత్త పోలీస్ కమిషనరేట్ల ఏర్పాటు
- మంత్రివర్గ సమావేశంలో 60కి పైగా అంశాలపై కీలక నిర్ణయాలు
- చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో మంత్రివర్గ సమావేశం
- ఐటీ, క్వాంటమ్ టెక్నాలజీ రంగాలకు పెట్టుబడుల ఆకర్షణపై కేబినెట్ దృష్టి
- క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీ కింద ఏడు సంస్థలకు భూమి, కార్యాలయ స్థలం, విద్యుత్, నీరు, ప్రోత్సాహకాలు కల్పించేందుకు నిర్ణయం

**అమరావతి**

రాష్ట్రంలో పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేలా 4 కొత్త కమిషనరేట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. రాజధానిలో మౌలిక వసతులకు మరో 2 వేల కోట్లకుపైగా కేటాయించింది. భారీ పెట్టుబడులు, పరిశ్రమల ఏర్పాటు, విద్యుత్ మౌలిక వసతులకు సంబంధించిన కీలక ప్రతిపాదనలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. పలు రంగాల్లో పెట్టుబడులకు మార్గం సుగమం చేసింది. ఆంధ్రప్రదేశ్ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్స్ పాలసీకి ఆమోదముద్ర వేసింది. దాదాపు 4గంటల పాటు సమావేశమైన మంత్రివర్గం 60కిపైగా అంశాలపై నిర్ణయాలు తీసుకుంది. కొత్తగా రాజమహేంద్రవరం, - మిగతా3లో

## దక్షిణాఫ్రికాలో దారుణం

- దక్షిణాఫ్రికాలో దారుణమైన కాల్పుల ఘటన
- ఇంట్లో పార్టీ చేసుకుంటుండగా జరిపిన దాడిలో 11 మంది మృతి
- మృతుల్లో గర్భిణీ మహిళ కూడా ఉన్నట్లు వెల్లడి
- నిందితుల కోసం 72 గంటల ఆపరేషన్ ప్రారంభించిన పోలీసులు
- మృతుల్లో కొందరికి నేర చరిత్ర ఉన్నట్లు ప్రాథమిక విచారణలో గుర్తింపు





## ‘ఓట్ల చోరీ’ ఆరోపణల్లో వాస్తవం లేదు

- ఈసీలో విభేదాలపై విపక్షాల విమర్శలను తిప్పికొట్టిన బీజేపీ
- ఓట్ల తొలగింపుతో బెంగాల్‌లో తామే ఎక్కువ నష్టపోయామని వెల్లడి
- కమిషనర్ల మధ్య చర్చలు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమని వ్యాఖ్య
- ఎన్నికల్లో గెలవలేకే సంస్థలపై కాంగ్రెస్ దాడి చేస్తోందని ఆరోపణ



## 2047 నాటికి వికసిత్ భారత్ సాధించడమే మన లక్ష్యం

- టూరిజం సమ్మిట్ లో ‘చరైవేతి.. చరైవేతి’ శ్లోకాన్ని ఉటంకించిన కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్
- పర్యాటక అనుకూల విధానాలను వివరించిన కేంద్ర మంత్రి
- పర్యాటక రంగంతో ఉపాధి అవకాశాలు విశేషంగా పెరుగుతున్నాయని వెల్లడి

## హెల్త్ కేర్ హబ్‌గా అమరావతి



- ప్రపంచశ్రేణి సంస్థగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్
- ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు భూమిపూజ చేసిన సీఎం చంద్రబాబు
- “ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ రావడం అమరావతికి గర్వకారణం
- అమరావతిలో నిర్మించే ఈ ఇనిస్టిట్యూట్ ప్రపంచశ్రేణి సంస్థగా ఎదగాలి
- కంటి చికిత్సలే కాకుండా పరిశోధన, శిక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నారు.
- నో పోల్, బ్లూ సిటీ, గ్రీన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ సిటీగా అమరావతి.

**అమరావతి**

దేశవ్యాప్తంగా అమరావతి గురించి మాట్లాడుకుంటున్నారని, కానీ రాష్ట్రంలోనే దాని ప్రాధాన్యతను గుర్తించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం అబ్బరాజుపాలెం వద్ద ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ నిర్మాణానికి సీఎం భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పురపాలక శాఖ మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. అమరావతిలో 12 ఎకరాల్లో నిర్మించే ఎల్వీ ప్రసాద్ - మిగతా3లో



## ఎడతెరిపి లేని భారీ వర్షం

- తీవ్ర వాయుగుండం ప్రభావం
- గోదావరి జిల్లాల్లో దంచికొడుతున్న వానలు
- బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో గోదావరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు
- ఎడతెరిపి లేని వానలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి
- లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి

**అమరావతి**

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయు గుండం ప్రభావంతో ఉమ్మడి గోదావరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేని వానలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాజమహేంద్రవరం నగరంలో 55 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. భారీ వర్షం కారణంగా నగరంలోని - మిగతా3లో

## ‘సర్’పై నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకున్నవే

- ఎస్ఐఆర్ నిర్ణయాలపై ఇద్దరు ఈసీ సభ్యులు 14 సార్లు అభ్యంతరాలు తెలిపారన్న మీడియా కథనం
- ఈసీ తీరుపై కాంగ్రెస్, సీపీఎం విమర్శలు
- రాజకీయ పార్టీల విమర్శలపై క్లారిటీ ఇచ్చిన ఈసీ



# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

## రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా




## అస్మిత్ చొరవతో..... నెరవేరిన చిరకాల కోరిక..!!





# జల్ జీవన్.... "జలం" జనానికి అందేనా..!!

రూ, 3.15 కోట్లు కేటాయింపుతో ఇంటింటికి కొళాయిలు.

ఈ ఏడాది ఫిబ్రవరిలో టెండర్లు పూర్తి చేసిన ప్రభుత్వం.

గోరంట్లలో 3 ఓవర్ హెడ్ ట్యాంకులు, మూడున్నర కిలోమీటర్ల 8 ఇంచిల పైప్ లైన్ .

చౌడేశ్వరి కాలనీ, టీటీడీ కళ్యాణ్ మండపం ఏరియా, వినాయక నగర్ ప్రాంతాల్లో... 3 ఓవర్ హెడ్ ట్యాంక్ లు.

టెండర్లు ఐనా, నిధులు సిద్ధంగా ఉన్నా... పనులకు అడ్డంకి కారణం ఎవరు.

ట్యాంకుల నిర్మాణానికి స్థలం కేటాయించడంలో.... రెవిన్యూ నిర్లక్ష్యమేనా.

పార్నపల్లి నీళ్లు గోరంట్లలో పరుగులు పెట్టాలంటే మంత్రి చొరవ చూపాలి.

**గోరంట్ల సెప్టెంబర్ 23 తెలుగు స్వరం.**

గోరంట్ల పట్టణ ప్రజలకు శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారం కోసం జల్ జీవన్ మిషన్ పథకం కింద రూ, 3.15 కోట్లు మంజూరైనప్పటికీ పనులు ప్రారంభ కాక జల్ జీవన్ జలం జనంకు అందక ఇంకెన్నాళ్లకు తాగునీటి సమస్య తీరుతుందో అని గోరంట్ల ప్రజలు ఎదురుచూస్తున్నారు. పార్నపల్లి డ్యాం నుంచి సత్య సాయి వాటర్ ప్రాజెక్టు ద్వారా గోరంట్లకు ప్రత్యేక పైపులు ఏర్పాటు చేయడం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక ట్యాంకు ఏర్పాటు చేయడం జరిగిన విషయం తెలిసిందే. గోరంట్ల పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మించిన ట్యాంకు ద్వారా గోరంట్ల జనానికి ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేసి నిరంతరం నీళ్లు అందించే విధంగా జల్ జివన్ పథకం ద్వారా ఈ ఏడాది ఫిబ్రవరిలో టెండర్లు ఐ రూ, 3.15 కోట్ల నిధులు కేటాయించిన విషయం తెలిసిందే. అయితే వెంకటరమణ అనే వ్యక్తి ఈ టెండర్లు దక్కించుకున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలోనే కమ్మవారిపల్లి సైతం తాగునీటికై రూ, 30 లక్షల విలువైన టెండర్లను సత్యనారాయణ వ్యక్తి దక్కించుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ రెండు టెండర్లు ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదు.అయితే ఇప్పటికే ఆరు నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభం కాక గ్రహణం పట్టుకున్నట్లుగా ఆగిపోయాయి. టెండర్ల ఎస్టిమేషన్లో భాగంగా గోరంట్ల పట్టణంలోని ఎస్సీ హాస్టల్ ఆవరణ నుంచి ఒకటవ వార్డులోని ఎంఆర్సి కార్యాల ఆవరణ వరకు దాదాపు మూడున్నర కిలోమీటర్ల దూరం 8 ఇంచీల పైపులు ఏర్పాటు చేయడం, - మిగతా3లో








# ఇబ్బంది లేకుండా.... ప్రభుత్వ సేవలు ప్రజలకు అందాలి..!!

బుక్కపట్నం మండలంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.

రైతు భరోసా కేంద్రంలో ఈ-పంట నమోదు ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

సిద్ధాపురం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులతో జిల్లా కలెక్టర్

.అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పౌష్టికాహార పంపిణీ పై జిల్లా కలెక్టర్ ఆరా.



**బుక్కపట్నం,సెప్టెంబర్,23 తెలుగు స్వరం.**

బుక్కపట్నం మండలం సిద్ధాపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా పర్యటించారు.గ్రామంలోని గ్రామ సచివాలయం, రైతు సేవ కేంద్రం, విలేజ్ క్లినిక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు.అనంతరం గ్రామ సచివాలయం ప్రాంగణంలో ఆయన మొక్కలు నాటారు.



తనిఖీల్లో భాగం గా కలెక్టర్ పలు ప్రభుత్వ విభాగాలు, సేవల నిర్వహణపై ఆరా తీశారు.ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, పిటిషన్ల పరిష్కారం మరియు సిబ్బంది బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా సకాలంలో సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.రైతులకు అందిస్తున్న విత్తనాలు, ఎరువుల పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎటువంటి కొరత రాకుండా ఈ-పంట నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.గ్రామంలో లభ్యమవుతున్న వైద్య సేవలు, ఉచిత మందుల నిల్వలను తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలకు అవసరమైన ఆరోగ్య సలహాలు అందించాలని, ల్యాబ్ పరీక్షల సేవలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. నాడు-నేడు పనుల పురోగతి,విద్యా కానుక మరియు మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు.చిన్న పిల్లల హాజరు, వారి ఆరోగ్య పరిస్థితులు మరియు పౌష్టికాహార పంపిణీ వివరాలను తెలుసుకున్నారు. చిన్నపిల్లల్లో పోషకాహార లోపం లేకుండా చూడాలని సిబ్బందికి స్పష్టం చేశారు.ప్రభుత్వ పథకాలు మరియు సేవలు ప్రజలందరికీ పారదర్శకంగా, సమర్థవంతంగా అందాలని, విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని సంబంధిత అధికారులను కలెక్టర్ హెచ్చరించారు.



## పెనుకొండ 16వ వార్డు కౌన్సిలర్‌గా అవకాశం ఇవ్వండి - టి.సమీవుల్లా




**పెనుకొండ సెప్టెంబర్ 23 తెలుగు స్వరం:** పెనుకొండ మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్‌గా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలి అని టీడీపీ నాయకుడు టి. సమీవుల్లా కోరారు. బుధవారం పెనుకొండలోని టీడీపీ కార్యాలయంలో సిక్స్‌మెన్ కమిటీ సభ్యులను కలిసి తన బయోడేటాను అందజేశారు. ఈ సందర్భంగా సమీవుల్లా మాట్లాడుతూ. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ నాయకులు, కార్యకర్తలతో కలిసి పనిచేస్తున్నానన్నారు. వార్డులో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తన పార్టీ సేవలు, నిబద్ధతను పరిగణనలోకి తీసుకుని కౌన్సిలర్‌గా అవకాశం కల్పించాలని సిక్స్‌మెన్ కమిటీ సభ్యులను కోరారు.

## ముగిసిన సర్వసభ్య సమావేశం.

**వాగ్వాదం మధ్య సమావేశం. ఒక్క మార్కెట్ ఏమైనట్టు!**

**చెరువులకు నీరు అందించాలని పట్టుబట్టిన సభ్యులు.**



**అమరాపురం సెప్టెంబర్ 23, తెలుగు స్వరం.** అమరాపురం మండల సర్వసభ్య సమావేశం ఇంతటితో ముగిసిందని రసవత్తరంగా సభ్యులు వాగ్వాదానికి దిగి హంద్రీనీవా కాలువ ద్వారా నీరు అందించాలని చివరిగా ప్రభుత్వాన్ని నిలదీశారు. మండల ఎంపీపీ ఈరన్న అధ్యక్షతన, ఎంపీడీవో రామారావు సమక్షంలో రైతుల సమస్యలపై సభ్యులు వాగ్వాగదానికి దిగారు. చర్చించి తక్షణం ప్రభుత్వం హంద్రీనీవా కాలువల ద్వారా చెరువులకు సాగు నీరు అందజేసి ఆదుకోవాలని, అదేవిధంగా ఎలినో ప్రభావంతో ఇబ్బందులు పాలైన రైతులను ఆదుకోవాలని, మండలంలో కరువుతో రైతులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని అమరాపురం మండలంను కరువు మండలంగా ప్రకటించాలని,ఎంపీటీసీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి. హనుమంతు, మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, మండల సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయంపై వ్యవసాయ అధికారి మంజునాథ్ మాట్లాడుతూ ఈనెల 30 లోపు రైతులు పంట నమోదు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే కార్యక్రమాలపై వివరించారు. ఈ సందర్భంగా ఎంపిటిసిలు నారాయణ గౌడ్, హనుమంతరాయలు మాట్లాడుతూ రైతులను ఆదుకోవడానికి అమరాపురం చెరువునకు సాగు నీరు ఇవ్వడానికి కృషి చేస్తామని, కొన్ని పల్లెల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తాగునీటి సమస్య తీరుస్తానని ఎమ్మెల్యే చెప్పారని, అందులో ఒక్క మార్కెట్ ఏర్పాటు చేస్తామని భూమి పూజ చేసి సంవత్సరం గడిచిన ఇంతవరకు ఊసే లేదని దుయ్యబట్టారు. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఎన్నోహామీలు ఇచ్చినారని, గత డిసెంబర్ నెలలో ముఖ్యమంత్రి ద్వారా అమరాపురం చెరువులో జలహారతి చేస్తామని ప్రకటించి ఇప్పటికీ చెరువులకు సాగునీరు ఇవ్వలేదని ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు రైతులను ఆదుకోవడానికి కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి మాట్లాడుతూ రైతులను ఆదుకోవడానికి పందిరినీవా కాలువల ద్వారా సాగునీరు తీసుకోరావడానికి ఎమ్మెల్యే కృషి చేశారని దాదాపు 116 రోజులు చెరువులకు గొల్లపల్లి రిజర్వాయర్ నుండి వచ్చినా కూడా ఫలితం లేకపోయిందని ప్రస్తుతం పెనుకొండ నుండి బైపాస్ కెనాల్ ద్వారా ప్రత్యేక పైప్లైన్ ఏర్పాటుకు 250 కోట్లతో పనులు చేపట్టడానికి కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం కరువు రైతులను ఆదుకోవడానికి పంట నష్ట పరిహారంతో పాటు రైతుల రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వాలకు అతీతంగా రైతుల సంక్షేమమే చేయాలని ఎంపీపీ ఈరన్న, ఎంపీటీసీలు నారాయణ గౌడ్, హనుమంతరాయ నరసింహమూర్తి ,కెంచప్ప కో , ఆప్షన్ మెంబర్ రసూల్ భాషాలు పేర్కొన్నారు. విద్యాశాఖ తరపున ఎంఈఓ సత్యనారాయణ, ఆరోగ్యశాఖ తరపున డాక్టర్ అంబరీష్ బాబు, రెవిన్యూ శాఖ తరపున తహసిల్దార్ హనుమంతు, త్రాగునీటి సమస్యపై ఈ ఓ ఆర్ డి ప్రసాద్, మహిళా సంఘాల పై ఏపీఎం ముత్యాలప్ప, ఉపాధి హామీపై ఏపీఓ శివన్న తదితరులు సభ యందు సంబంధిత శాఖల ప్రగతి నివేదికను వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వారు వివరించారు. అదేవిధంగా ఎంపీటీసీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇచ్చారు. మండల వ్యాప్తంగా ప్రజలకు ప్రస్తుతం త్రాగునీటి సమస్య తీవ్రంగా వేధిస్తున్నట్లు అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని ఎంపీటీసీ మద్దనకుంట హనుమంతరాయ వివరించారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన స్థలం కబ్జాయినట్లు పత్రికల్లో వచ్చినట్టు సభ యందు ఎంపీటీసీ హనుమంతరాయ అధికారులకు తెలియజేశారు. గ్రామపంచాయతీ స్థలం ఎలాంటి కబ్జా కాలేదని గ్రామపంచాయతీ పరిధిలోని ఉందని పి ఓ ఆర్ డి ప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తిలు మాట్లాడుతూ మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో కృషి చేశామని ముఖ్యంగా సహకరించిన మండల స్థాయి మరియు గ్రామపంచాయతీ స్థాయి అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఐదు సంవత్సరాల పాటు మండల పాలకమండలి ఎంపికై నేటితో ముగుస్తున్న తరుణంలో ఇందుకు సహకరించిన అధికారులకు ప్రజలకు స్థానిక ప్రజాప్రతినిధులకు పాత్రికేయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సమస్యల కోసం సభ యందు గాని ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఏదైనా తప్పుగా మాట్లాడిన యెడల క్షమించాలని వారు కోరారు. అనంతరం ఎంపీడీవో రామారావు ఆధ్వర్యంలో పాలక మండలి సభ్యులకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఈరన్న, ఐసిడిఎస్ సూపర్వైజర్ సన్నమ్మ, వెటర్నరీ కృష్ణమోహన్, ఏపీఎస్ఆర్టీసీ తరపున మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పర్యటన స్ఫూర్తి నింపింది.

..... ఎమ్మెల్యే పరిటాల సునీత

..రాప్తాడు పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

.....లోకేష్ చూపిన ప్రేమను మా కుటుంబం ఎప్పటికీ మరిచిపోదన్న సునీత



**అనంతపురం సెప్టెంబర్ 23 తెలుగు స్వరం.** తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ రాప్తాడు పర్యటన కార్యకర్తల్లో స్ఫూర్తి నింపిందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మంగళవారం రోజున నిర్వహించిన యువనేత నారా లోకేష్ పర్యటన అశేష జనవాహిని మధ్య అత్యంత దిగ్విజయంగా, చారిత్రాత్మకంగా సాగిందన్నారు. ఈ పర్యటనకు సంబంధించి ఆమె తన అభిప్రాయాలను రాప్తాడు మండల ముఖ్య నాయకులతో కలిసి మీడియాతో పంచుకున్నారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో భారీ ర్యాలీ, విగ్రహావిష్కరణలు, కార్యకర్తల సమావేశానికి వేలాదిగా తరలివచ్చిన జనసందోహం, కూటమి ప్రభుత్వ ప్రజాదరణకు అద్దం పట్టిందన్నారు. లోకేష్ పర్యటనను ఒక పండుగలా మార్చి, దిగ్విజయం చేసిన రాప్తాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మంత్రులకు, ఎంపీలకు, ఎమ్మెల్యేలకు, టిడిపి నాయకులకు ప్రతి ఒక్క కార్యకర్తకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో నారా లోకేష్ పరిటాల కుటుంబంతో తనకున్న ప్రత్యేక అనుబంధాన్ని ప్రస్తావించడం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని సునీత అన్నారు. సభ వేదికపై లోకేష్ నన్ను 'అమ్మ' అని ఆత్మీయంగా పిలవడం, పరిటాల శ్రీరామ్‌ను తన 'తమ్ముడు' అంటూ సంబోధించడం మా కుటుంబానికి ఆయన ఇస్తున్న గౌరవానికి, ఆత్మీయతకు నిదర్శనమన్నారు. ఆయన చూపిన ఈ ప్రేమ పరిటాల కుటుంబానికి మరియు నియోజకవర్గ కార్యకర్తలకు కొండంత బలాన్ని ఇచ్చిందన్నారు. కార్యకర్తల సమావేశంలో నారా లోకేష్ ప్రసంగం, ఇచ్చిన దిశానిర్దేశం పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని, నూతన స్ఫూర్తిని నింపాయన్నారు. లోకేష్ ఇచ్చిన భరోసాతో కార్యకర్తలందరూ మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో ముందుకెళ్తారని, రాప్తాడు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడానికి పరిటాల కుటుంబం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

## జల్ జీవన్.... "జలం" జనానికి అందేనా..!!

-మొదటిపేజీ తరువాయి

చెప్పుదేశ్వరి కాలనీ, టీటీడీ కళ్యాణ మండపం ఏరియా, వినాయక నగర్ ప్రాంతాల్లో మూడు ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించడం ఈ మూడు ప్రాంతాల్లో ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేయడం కోసమై నిధులు వెచ్చించడం జరిగింది. అయితే పట్టణంలో ఆ మూడు ప్రాంతాల్లో ట్యాంకులు నిర్మాణాన్ని కోసం స్థలం కేటాయించడంలో రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం జరుగుతుందని అందుకోసమే ఇంత ఆలస్యం జరుగుతోందని మరోవైపు కాంట్రాక్టర్ల వాదన. ఏది ఏమైనా గోరంట్ల ప్రజల దాహార్తి తీర్చేందుకు మంత్రి సవితమ్మ చొరవతో మంజూరైన నిధులు సకాలంలో ఖర్చు చేసి పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేయగలిగితే గోరంట్ల ప్రజలకు శాశ్వత త్రాగునీటి సమస్య తీరుతుందని పట్టణ ప్రజలు ప్రభుత్వానికి రుణపడి ఉంటారని స్థానిక ప్రజల అభిప్రాయపడుతున్నారు.

## అస్మిత్ చొరవతో.....నెరవేరిన చిరకాల కోరిక..!!

....ఎమ్మెల్యే జేసీ చొరవ... దశాబ్దాల సమస్యకు పరిష్కారం

....రూ.1.60 కోట్లతో నిర్మించిన వంతెనలి

....ఇగుడూరు - తిమ్మేపల్లి మధ్య రాకపోకలకు మార్గం సుగమం





**తాడిపత్రి, సెప్టెంబర్ 23 తెలుగు స్వరం.** ఎమ్మెల్యే జె.సి అష్మిత్ రెడ్డి చొరవతో తాడిపత్రి నియోజకవర్గంలో దశాబ్దాల సమస్యకు పరిష్కారం లభించింది. ఇగుడూరు - తిమ్మేపల్లి గ్రామాల మధ్య బ్రాహ్మణపల్లి వద్ద రూ.1.60 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన వంతెనను మంగళవారం ఎమ్మెల్యే జె.సి అష్మిత్ రెడ్డి ప్రారంభించారు. జోరు వర్షం కురుస్తున్నప్పటికీ ఎమ్మెల్యే కార్యక్రమానికి హాజరై వంతెనను ప్రారంభించడం విశేషం.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ఈ ప్రాంత అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని, తమ ప్రభుత్వం వచ్చాక ప్రజల చిరకాల కోరికలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని అన్నారు. ఈ వంతెన నిర్మాణంతో రెండు గ్రామాల మధ్య దూరం తగ్గడంతో పాటు, రైతులు తమ పంటలను మార్కెట్ కు తరలించడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పనకు రూ.కోట్లాది నిధులు మంజూరు చేయించామని, అభివృద్ధిలో తాడిపత్రిని ఆదర్శంగా నిలుపుతామని స్పష్టం చేశారు.

వంతెన లేక గతంలో వాగు దాటడానికి నానా ఇబ్బందులు పడేవారమని, వర్షం వస్తే పిల్లలు స్కూళ్లకు కూడా వెళ్లలేకపోయేవారని, ఇప్పుడు ఆ కష్టాలు తీరాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. వర్షంలో కూడా కార్యక్రమం నిర్వహించినా ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, మండల అధికారులు, ఇగుడూరు, తిమ్మేపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 10వ వార్డు కౌన్సిలర్‌గా అవకాశం కల్పించాలి

సిక్స్ మ్యాన్ కమిటీ సభ్యులకు వినతి అందజేసిన అశ్వర్థ నారాయణ




**పెనుకొండ సెప్టెంబర్ 23 తెలుగు స్వరం:** పెనుకొండ మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని సీనియర్ టీడీపీ నాయకుడు అశ్వర్థ నారాయణ, ఆయన భార్య నాగలక్ష్మి కోరారు. ఈ మేరకు బుధవారం పెనుకొండ టీడీపీ కార్యాలయంలో సిక్స్‌మెన్ కమిటీ సభ్యులను కలిసి భార్యాభర్తలు విడివిడిగా తమ బయోడేటాలను అందజేశారు. ఈ సందర్భంగా అశ్వర్థ నారాయణ మాట్లాడుతూ.. మహిళలకు కౌన్సిలర్ అభ్యర్థిత్వం కేటాయించే అవకాశం ఉంటే తన భార్య నాగలక్ష్మికి అవకాశం కల్పించాలని పార్టీ నాయకత్వాన్ని కోరారు. అవకాశం లభిస్తే వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి, వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని అశ్వర్థ నారాయణ, నాగలక్ష్మి తెలిపారు.

## పెనుకొండ మున్సిపల్ ఛైర్మెన్, 21వ వార్డు కౌన్సిలర్ గా అవకాశం కల్పించాలి - ధారపనేని రామలింగ




**పెనుకొండ సెప్టెంబర్ 23 తెలుగు స్వరం:** పెనుకొండ మున్సిపల్ ఛైర్మన్, 21వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని టీడీపీ సీనియర్ నాయకుడు ధారపనేని రామలింగ కోరారు. ఈ మేరకు బుధవారం పెనుకొండలోని టీడీపీ కార్యాలయంలో సిక్స్‌మెన్ కమిటీ సభ్యులను కలిసి తన బయోడేటాను అందజేశారు. పార్టీ నాయకత్వం తన సేవలు, పార్టీ పట్ల ఉన్న నిబద్ధతను పరిగణనలోకి తీసుకుని అవకాశం కల్పించాలని ఆయన కోరారు. అవకాశం లభిస్తే వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి, మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని ధారపనేని రామలింగ తెలిపారు.

## పెనుకొండ 15వ వార్డు కౌన్సిలర్‌గా అవకాశం కల్పించాలి

**సిక్స్ మ్యాన్ కమిటీ సభ్యులకు వినతి అందజేసిన కృష్ణమూర్తి యాదవ్**




**పెనుకొండ సెప్టెంబర్ 23 తెలుగు స్వరం:** పెనుకొండ మున్సిపాలిటీ 15వ వార్డు అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని టీడీపీ నాయకుడు కృష్ణమూర్తి యాదవ్ కోరారు. ఈ మేరకు బుధవారం పెనుకొండలోని టీడీపీ కార్యాలయంలో కౌన్సిలర్ అభ్యర్థిత్వం కోసం తన బయోడేటాను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ నాయకత్వం పెనుకొండ మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్‌గా అవకాశం కల్పిస్తే ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కృష్ణమూర్తి యాదవ్ తెలిపారు. వార్డు అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేస్తాను అని తెలిపారు.

## పెనుకొండ నూతన సీఐగా శేఖర్ బాధ్యతల స్వీకరణ

**శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తా: సీఐ**



**పెనుకొండ సెప్టెంబర్ 23 తెలుగు స్వరం:** పెనుకొండ నూతన సీఐగా ఎన్. శేఖర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెనుకొండ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పోలీసు సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తూ నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపడతామని చెప్పారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీసులను సంప్రదించాలని సీఐ శేఖర్ సూచించారు

## మర్రిమానులోపర్యాటక దినోత్సవం జరుపుకుందాం డి ఆర్ డి ఎ పిడి నరసయ్య.....

**తిమ్మమ్మ మర్రిమానులో సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఆర్ డి ఏ పిడి....**



**నంబులపూలకుంట, సెప్టెంబర్ 23 తెలుగు స్వరం (బ్యూరో)** ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిమ్మమరిమానులో ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాన్ని జరుపుకుందామని డిఆర్డిఏ పిడి నరసయ్య బుధవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ ప్రఖ్యాతిగా చెందిన తిమ్మమాంబ మర్రిచెట్టు దగ్గర జరగబోయే పర్యాటక దినోత్సవం ముందస్తు ప్రణాళికను తయారు చేయుచున్న జిల్లా అధికారులు మరియు మండల అధికారులు టూరిజం సంబంధిత అధికారులు మరియు అటవీ అధికారులు అందరూ కలిసి సమీక్ష సమావేశంలో పలు విషయాలపై చర్చించుకున్నారు. మర్రిమాను వద్ద ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమంచేసేందుకు శాఖల వారీగా చేయవలసిన పనులపై అధికారులు బాధ్యతలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పార్థసారథి, డిప్యూటీ ఎంపీ మాధవరెడ్డి, ఉప తాహసిల్దార్ దేవేంద్ర నాయక్, ఏపీఎం వెంకటనారాయణ, అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాభావ పరిస్థితులపై అధికారులతో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సమీక్ష.....

**గ్రామాలలో తాగునీటి సమస్య పరిష్కరించడంలో అధికారులు బాధ్యతగా పనిచేయాలి ఎమ్మెల్యే....**



**కదిరి, నంబులపూలకుంట, సెప్టెంబర్ 23 తెలుగు స్వరం (బ్యూరో)** ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, తాగునీరు, సాగునీటి లభ్యత తదితర అంశాలపై కదిరి రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల స్థాయి అధికారులతో కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకట్ ప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాభావ పరిస్థితులు, పంటల సాగు పరిస్థితి, రైతుల అవసరాలు, అందుబాటులో ఉన్న నీటి వనరులు, తాగునీటి లభ్యతపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అందు బాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పంటల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు.అలాగే తాగునీటి సమస్య తలెత్తే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేయాలని, అవసరమైన చోట్ల తాగునీటి సరఫరాను నిరంతరాయంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.సాగునీటి విషయంలో రైతులకు అవసరమైన సహకారం అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పలుచలు చేశారు.వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడటంతో పాటు రైతుల సమస్యల పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలు చేపడతా మని ఎమ్మెల్యే కందికుంట తెలిపారు.

## పెనుకొండ నూతన సీఐను సన్మానించిన టీడీపీ కన్వీనర్ శ్రీరాములు



**పెనుకొండ సెప్టెంబర్ 23 తెలుగు స్వరం:** పెనుకొండ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎన్. శేఖర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పెనుకొండ పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు సీఐ ఎన్. శేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నోట్ పుస్తకాలను అందజేశారు. పెనుకొండ పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు కృషి చేస్తానని సీఐ ఎన్. శేఖర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ కన్వీనర్ శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, వార్డు ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెనుకొండ సీఐ రాఘవన్‌కు ఘన సత్కారం



**రాఘవన్ సేవలు ఎప్పటికీ గుర్తుంటాయి- వెంకటేశ్వరరావు** పెనుకొండ సెప్టెంబర్ 23 తెలుగు స్వరం: పెనుకొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా సేవలందించిన సీఐ రాఘవన్ బదిలీపై రిలీవ్ అవుతున్న సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకుడు వెంకటేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకుడు వెంకటేశ్వరరావు సీఐ రాఘవన్‌ను ఘనంగా సత్కరించి, పెనుకొండలో ఆయన అందించిన సేవలను కొనియాడారు. విధుల నిర్వహణలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు భద్రత కల్పించడంలో సీఐ రాఘవన్ సమర్థవంతంగా పనిచేశారని పేర్కొన్నారు. పెనుకొండలో ఆయన అందించిన సేవలను ప్రజలు, నాయకులు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు. భవిష్యత్‌లో ఆయనకు మరిన్ని ఉన్నత బాధ్యతలు లభించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సీఐ రాఘవన్ పట్టణ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ భూమి బదిలీపై ఆర్టిఐ ద్వారా విచారణ జరపాలి ఆర్డీవోకు కోరిన ఏపీ సి సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు....



**కదిరి, నంబులపూలకుంట, సెప్టెంబర్ 23 తెలుగు స్వరం (బ్యూరో)** ప్రభుత్వ భూమి బదిలీపై ఆర్టిఐ ద్వారా పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని బుధవారం కదిరి ఆర్డిఓ కళావతికి ఏపీ సి సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు వినస పత్రం అందజేశారు. తనకల్లు మండలం కోటపల్లి పంచాయతీ పరిధిలో సుమారు ఏడు సంవత్సరాల క్రితం ఒక సంస్థకు ప్రభుత్వ భూమిని బదిలీ చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఆ భూమిలో ఎటువంటి కార్యకలాపాలు ప్రారంభం కాలేదనే అంశంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతూ ఏపీ సి సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినతి పత్రంలో పేర్కొన్నారు .ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ కోటపల్లి పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూమిని సంబంధిత సంస్థకు ఏ ప్రాతిపదికన, ఏ ఉత్తర్వుల ద్వారా, ఏ ప్రయోజనం కోసం బదిలీ చేశారనే విషయాలను ప్రజలకు స్పష్టంగాతెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. భూమి బదిలీకి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు, కేటాయింపు నిబంధనలు, సంస్థ సమర్పించిన ప్రతిపాదనలు, భూమి వినియోగానికి విధించిన షరతులు తదితర అంశాలను అధికారిక రికార్డుల ఆధారంగా పరిశీలించాలని కోరారు. అలాగేభూమి బదిలీ జరిగి సుమారు ఏడు సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించకపోతే, ఆ భూమిని కేటాయించిన ఉద్దేశ్యం నెరవేరిందా లేదా అనే విషయాన్ని అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందని ఆంజనేయులు పేర్కొన్నారు. సంబంధిత సంస్థ భూమిని కేటాయించిన సమయంలో ప్రభుత్వం విధించిన షరతులను పాటించిందా? నిర్ణీత గడువులో కార్యకలాపాలను ప్రారంభించిందా,భూమి ప్రస్తుతం ఏ విధంగా వినియోగంలో ఉంది, తదితర అంశాలపై సమగ్ర నివేదిక తీసుకోవాలని కోరారు.అవసరమైతే క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి, సంబంధిత రెవెన్యూ రికార్డులను పరిశీలించి, భూమి ప్రస్తుత స్థితిని నమోదు చేసి, సంస్థకు భూమి కేటాయింపుకు సంబంధించిన పూర్తి ఫైల్‌ను పరిశీలించాలని ఆర్డీవోని కోరినట్లు తెలిపారు. ప్రభుత్వ భూమి ప్రజా ఆస్తి కాబట్టి, దానిని ఏ సంస్థకు కేటాయించినా నిర్దేశించిన ప్రయోజనం కోసం వినియోగిస్తున్నారా లేదా అనే విషయాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు. కేటాయింపు నిబంధనలు అమలు కాకపోతే, చట్టపరంగా మరియు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులు నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఆర్డీవో కళావతికి సమర్పించిన వినతి పత్రంలో భూమి కేటాయింపు ఉత్తర్వులు, సంబంధిత ప్రభుత్వ అనుమతులు, సంస్థ కార్యకలాపాల ప్రస్తుత స్థితి, భూమి వినియోగం, కేటాయింపు షరతుల అమలు, క్షేత్రస్థాయి పరిస్థితులు తదితర అంశాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ భూమి విషయంలో పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరి. భూమి ఏ ఉద్దేశంతోకేటాయించబడిందో అదే ఉద్దేశంతో వినియోగిస్తున్నారా లేదా అన్నది అధికారిక రికార్డులు మరియు క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా స్పష్టంగా తెలియాలి. ప్రజా ప్రయోజనానికి సంబంధించిన ఈ అంశంపై అధికారులునిష్పక్షపాతంగా విచారణ జరిపివాస్తవాలను వెల్లడించాలని కోరుతున్నాను అని ఆంజనేయులు తెలిపారు.

## ఇస్లాపురంలో మున్సిపల్ ఎన్నికలపై సమావేశం

**శ్రీరాములుకు చైర్మన్ అవకాశం కల్పించాలని తీర్మానం**



**పెనుకొండ సెప్టెంబర్ 23 తెలుగు స్వరం:** పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని ఇస్లాపురం 1వ వార్డులో రాబోయే మున్సిపల్ ఎన్నికలపై గ్రామ పెద్దలు, టీడీపీ నాయకులు, యువకులు సమావేశమై చర్చించారు. కౌన్సిలర్ హనుమంతు స్వగృహంలో జరిగిన సమావేశంలో పట్టణ టీడీపీ కన్వీనర్ గొల్ల శ్రీరాములు మాట్లాడుతూ.. గత మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని గెలిపించిన గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఇస్లాపురంలో టీడీపీకి 705 ఓట్ల మెజార్టీ అందించారని పేర్కొన్నారు. మంత్రి సవిత ఆధ్వర్యంలో రూ.55 లక్షలతో రోడ్డు పనులు పూర్తయ్యాయని, మరో రూ.కోటి విలువైన సీసీ రోడ్డు పనులకు మంజూరు లభించిందని తెలిపారు. అలాగే 100 పట్టాలు, 60 కొత్త పింఛన్లు, 120 గృహాలు మంజూరైనట్లు వివరించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గొల్ల శ్రీరాములుకు మున్సిపల్ చైర్మన్‌గా అవకాశం కల్పించే విషయాన్ని మంత్రి సవిత దృష్టికి తీసుకెళ్లాలని గ్రామ పెద్దలు తీర్మానించారు. అలాగే వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని గ్రామస్థుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎంపిక చేయాలని నిర్ణయించారు. సమావేశంలో కౌన్సిలర్ హనుమంతుతో పాటు పలువురు గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## వందేమాతరం గానం ను విజయవంతం చేద్దాం




**సోమందేపల్లి సెప్టెంబర్ 23 తెలుగు స్వరం:** వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సెప్టెంబర్ 25 వ తేదీన సోమందేపల్లి లోని ఎన్టీఆర్ సర్కిల్ వందేమాతరం సామూహిక గానం నిర్వహించనున్నట్లు సరస్వతి విద్యామందిరం ప్రధానోపాధ్యాయు రామకృష్ణ తెలిపారు. ఉదయం 11 గంటలకు వందేమాతరం గేయాన్ని సామూహికంగా ఆలపించనున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని విజ్ఞాన్, క్రీస్తు జ్యోతి, బృందావన్, వివేకానంద పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొననున్నారు. ఈ క్రమంలో పలు పాఠశాలకు చెందిన కరస్పాండెంట్లు కు ఎస్సై సుధాకర్ యాదవ్, ఎంఈఓ ఆంజనేయులు నాయక్, ఎంపీడీఓ వెంకటలక్ష్మి లకు కరపత్రాలు అందించి ఆహ్వానం పలికారు. ఇతర అధికారులు కార్యక్రమంలో భాగస్వామ్యం కానున్నట్లు క్రీస్తుజ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, వివేకానంద పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు తెలిపారు. వందేమాతరం గేయం విశిష్టతను తెలియజేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. సామూహిక గానాన్ని విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులు, పాఠశాలల యాజమాన్యాలు ఏర్పాట్లు చేస్తున్నారు.

## రీ-సర్వే పనులు వేగవంతం చేయాలి

**జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆదేశం**





**పెనుకొండ సెప్టెంబర్ 23 తెలుగు స్వరం:** రీ-సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేసి భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు. పెనుకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని మవాటూరు, నాగళూరు గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించి రీ-సర్వే పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రీ-సర్వేలో భాగంగా చేపడుతున్న ఉమ్మడి ఎల్‌పీఎంల విభజన ప్రక్రియను జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ప్రతి భూ యజమానికి సంబంధించిన భూమికి స్పష్టమైన హద్దులు నిర్ధారించాలని, డిజిటల్ భూ రికార్డులను పక్కాగా సవరించాలని అధికారులకు సూచించారు. అనంతరం స్థానిక రైతులతో జాయింట్ కలెక్టర్ మాట్లాడి రీ-సర్వే సమయంలో భూమి హక్కులు, ఖాతాల విభజనకు సంబంధించి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సరిహద్దు వివాదాల పరిష్కారంతో పాటు రీ-సర్వే ప్రక్రియ త్వరగా పూర్తయ్యేందుకు రైతులు అధికారులకు సహకరించాలని కోరారు. క్షేత్రస్థాయి రెవెన్యూ, సర్వే సిబ్బందితో సమావేశమైన ఆయన ఉమ్మడి ఎల్‌పీఎంల విభజన ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులను సమర్థవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో పెనుకొండ ఆర్డీవో ఆనంద్ కుమార్, తహశీల్దార్ స్వాతి, గ్రామ సర్వేయర్లు, విలేజ్ రెవెన్యూ అధికారులు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## పెనుకొండ మున్సిపల్ ఛైర్మెన్, 4వ వార్డు కౌన్సిలర్‌గా అవకాశం కల్పించండి-- హరికుమార్




**పెనుకొండ సెప్టెంబర్ 23 తెలుగు స్వరం:** పెనుకొండ మున్సిపల్ చైర్మన్‌తో పాటు 4వ వార్డు కౌన్సిలర్‌గా తనకు అవకాశం కల్పించాలని టీడీపీ నాయకుడు హరికుమార్, ఆయన భార్య కురుబ శివలీల కోరారు. ఈ మేరకు టీడీపీ కార్యాలయంలో సిక్స్‌మెన్ కమిటీ సభ్యులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హరికుమార్ మాట్లాడుతూ.. 2021 మున్సిపల్ ఎన్నికల్లో 22 ఓట్ల తేడాతో ఓడిపోయానని తెలిపారు. ఈసారి అవకాశం కల్పిస్తే మెజారిటీతో గెలిచి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మహిళలకు కౌన్సిలర్ అభ్యర్థిత్వం కేటాయించే అవకాశం ఉంటే తన భార్య శివలీలకు అవకాశం ఇవ్వాలని పార్టీ నాయకత్వాన్ని కోరారు. వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A5612 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881